MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 29-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ప్రజా ప్రభుత్వం

- అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
- వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి.
- మంత్రి దనసరి అనసూయ (సీతక్క).



4లో



5లో

# చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి

- జైపూర్ మండలం టేకుమట్ల ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి
- రైతులను రెచ్చగొడితే చట్టపరమైన చర్యలు తప్పవు
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం




# రాజకీయాల కోసమే.. ప్రతిపక్షాల రాద్ధాంతం

- చివరి ధాన్యంగింజ కొనే వరకూ సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది
- తడిసిన ధాన్యం సైతం కనీస మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం
- సమీక్షా సమావేశంలో పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

యాదాద్రి, రాష్ట్రంలో ధాన్యం సేకరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంటే.. రాజకీయాల కోసమే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే 57లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.10,097 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గురువారం రెవె న్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల, సమాచార

మిగతా 2లో

### ప్రతిపక్షాల మాయలో పడొద్దు...

ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడొద్దని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వంగపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి పరిశీలించారు. కేంద్రంవద్ద రైతులు చిన్నం మల్లయ్య, రేపాక రాంచందర్ తదితర రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులున్నాయి.. లారీలు రోజూ వస్తున్నాయా? అని ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేసి గోదాములకు తరలిస్తున్నారని రైతులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోళ్లు వేగవంతంగా పూర్తిచేయాలని, అక్కడి అధికారులను ఆదేశించారు.

# రాజకీయాల కోసమే..ప్రతిపక్షాల రాద్ధాంతం

శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన జిల్లాలో పర్యటించారు. అనంతరం కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, రాష్ట్ర మహిళా ఆర్థిక సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణిలతో కలిసి ధాన్యం సేకరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ అనురాగ్‌జయంతి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 2.75లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ పురోగతిని సాధించినట్లు వివరించారు. మిగతా కొనుగోళ్లు వేగవంతం చేస్తున్నామన్నారు. ఇందుకోసం అవసరమైన స్టోరేజీ సదుపాయాలను పెంచుతున్నట్లు వివరించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం మొత్తం రాబోయే నాలుగైదు రోజులు ధాన్యం సేకరణపై దృష్టి కేంద్రీకరించి కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు సైతం ధాన్యం కొనుగోళ్లకు అధికారులకు సహాయ, సహకారాలు అందించాలన్నారు. ఇసుక లారీలను, పరిశ్రమల లారీలను ధాన్యం సేకరణకే వినియోగించాలన్నారు. రాష్ట్రంలో స్థానిక హమాలీలు చాలా వరకు తగ్గిపోయారని, బెంగాల్, బీహార్ హమాలీలే ఎక్కువగా ఉన్నారని, ఎన్నికలు, అక్కడి రాష్ట్ర పరిస్థితుల కారణంగా సమస్య ఉత్పన్నమైందన్నారు. రైతు పండించిన చివరి ధాన్యం గింజవరకూ కొనుగోలు చేస్తామన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసినా, కనీస మద్దతు ధరకు వెంటనే కొనుగోళ్లు జరిపి, దానిని బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు తరలిస్తున్నామన్నారు. ఇటీవల జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లో తడిసిన 9వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ధాన్యం సేకరణ జరిగిన 48 గంటల్లో రైతు బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులనుంచి ధాన్యం సేకరణలో కనీస మద్దతు ధర ప్రకటించడం తప్ప, రైతులకు చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ తన పదేళ్ల పాలనలో జరిపిన ధాన్యం కొనుగోళ్లకంటే ఎన్నో రెట్లు ఎక్కువగా చేశామన్నారు. ఆ ప్రభుత్వం కనీసం కేంద్ర టార్గెట్ కూడ పూర్తి చేయలేక పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు రాజకీయంగా రైతులను ఆందోళనకు గురిచేయడం తప్ప, చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ రైతు ప్రభుత్వమని, రైతుల కోసం ఎన్ని కోట్లు ఖర్చు చేయడానికైనా వెనుకాడబోమన్నారు. సమావేశంలో పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, కె.వెంకారెడ్డి, డీఆర్‌డీవో నాగిరెడ్డి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు ఎం.కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరికృష్ణ, పౌరసరఫరాల అధికారి రోజారాణి, జిల్లా సహకార అధికారి మురళీరమణ, డీటీవో సాయికృష్ణ, డీఏవో వెంకట రమణారెడ్డి, డీఎంవో సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు సంకెళ్లు వేసిన వాళ్లే..ఇప్పుడు మొసలి కన్నీళ్లు..**

రాష్ట్రంలో తమ పాలనలో రైతులకు సంకెళ్లు వేసి, జైల్లో పెట్టిన నాయకులు ప్రస్తుతం మొసలి కన్నీళ్లు పెడుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ధాన్యం అంటే ఏమిటో తెలియని ప్రధాన ప్రతిపక్షాలు రోడ్డెక్కి రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు సమస్యల పరిష్కారంలో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ముందుండి పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు బస్సు యాత్రలతో కల్లాల వద్ద ఫొటోలకు ఫోజులు ఇచ్చి, తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ధాన్యం కొనుగోళ్లు చేయించాలన్నారు. మీరు బస్సు యాత్రలతో ఫోజులు ఇస్తే ప్రజలు నమ్మరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కనీవినీ ఎరుగని రీతిలో ధాన్యం దిగుబడి పెరుగుతుందని, ఏటా దిగుబడి పెరగడంతో ధాన్యం సేకరణలో కొన్ని సమస్యలు వచ్చినా, సకాలంలో పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఈదులకుంట చెరువు పరిరక్షణలో సిపిఐ పోరాటం ఫలించింది....

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఖానామెట్ సర్వే నెంబర్ 7లో ఉన్న సుమారు 6 ఎకరాల 5 గుంటల ఈదులకుంట చెరువు భూమిని కబ్జా నుంచి కాపాడడంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాటం కీలక పాత్ర పోషించిందని పార్టీ నాయకులు తెలిపారు. కోట్ల రూపాయల విలువైన చెరువు భూమిని సర్వే నెంబర్లను తారుమారు చేసి ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుర్తించిన సిపిఐ నాయకులు, అక్కడ జరుగుతున్న సెల్లార్ తవ్వకాల పనులను అడ్డుకుని అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు.ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసి చెరువు భూమిని రక్షించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అవసరమైతే ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తుతామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం ఉన్నప్పటికీ చివరకు హైడ్రా జోక్యంతో చెరువు భూమి రక్షించబడటం ఆనందకరమని సిపిఐ నాయకులు అన్నారు. చెరువును వెంటనే సుందరీకరించి, రానున్న వర్షాకాలంలో పూర్వ వైభవంతో నీటితో నింపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. చెరువు పరిరక్షణ కోసం పోరాడిన ప్రజలు, రిపోర్టర్లు, కార్యకర్తలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ సిపిఐ పార్టీ తరఫున విప్లవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి రామకృష్ణ. సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి కే చందు యాదవ్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే వెంకటస్వామి కే సుధాకర్. జెట్టి శ్రీనివాస్ మండల సహకార దర్శి. కోన సుధాకర్ మండల్ నాయకుడు. తుపాకుల రాములు మండల ఐఐటిసి అధ్యక్షులు. ఎస్ నారాయణ రఘు తదితరులు పాల్గొన్నారు




# బంక్‌ల్లో నో స్టాక్

నగరంలో ఇంధన కొరతతో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం తెరిచిన బంక్‌లు మధ్యాహ్నం వరకు నో స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. ఇటీవల వరుసగా ఇంధన ధరలు పెరగడం.. కొరత వేధించడం వాహనదారులకు కష్టాలు తెచ్చిపెట్టాయి. సికింద్రాబాద్, బేగంపేట, ఖైరతాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, తార్నాక, దిల్‌సుక్‌నగర్ తదితర ప్రాంతాల్లోని బంక్‌లు చాలా వరకు నో స్టాక్ బోర్డుతో మూసి ఉన్నాయి. దీంతో ఇంధనం దొరికే ప్రాంతాల బంక్‌లకు తిరగాల్సి వచ్చిందని ప్రకాశ్ అనే వాహనదారుడు తెలిపాడు. ఇంకోవైపు సీఎన్‌జీ కోసం ఆటోలు గంటల తరబడి క్యూలో ఉండాల్సిన పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉందని ఆటో డ్రైవర్ శాతం రమేశ్ చెప్పాడు. ప్రభుత్వం ఇంధన కొరత సమస్యను సత్వరమే పరిష్కరించాలని, బ్లాక్ మార్కెట్ తెరతీసిన బంక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పటాన్‌చెరులో బక్రీద్ ది శుభాకాంక్షలు తెలిపిన ఆదర్శ్ రెడ్డి



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 28:** బక్రీద్ పండుగ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మైనారిటీ నాయకులు ఘౌస్ భాయ్, కుతుబుద్దీన్‌లను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పరస్పరం బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, మత సామరస్యంతో సోదరభావంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, ప్రేమాభిమానాలు మరింత పెరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**క్రైమ్ మిర్రర్,మే28/ఆత్మకూర్(ఎం):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం గురువారం రోజు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా డ్రైనేజీ నిర్మాణం పనులను సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు మురికి నీళ్లు డ్రైనేజీ ద్వారా వెళ్ళిపోతాయి పనులలో రాజీపడేది లేదని నాణ్యతతో కూడిన పనులు చేస్తున్నాము ఎక్కడ ఇబ్బంది కలగకుండా పనులకు ప్రజలు కూడా సహకరించాలి అన్నారు. ఇంటింటికి వేస్తున్న చెత్త తడి పొడి చెత్తను వేరు చేస్తూ చెత్త బండిలో వేయాలన్నారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి భిక్షపతి, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతలో పురుషుల పాత్ర అంశంపై అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, మే28/ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం రోజు బోస్కో సేవ కేంద్రం మరియు విలీడ్ సౌజన్యంతో “నీడ్స్“మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారతలో పురుషుల పాత్ర అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ మహిళా సాధికారతను సాధించడంలో పురుషుల మద్దతు అత్యంత కీలక కుటుంబంలో కానీ సమాజంలో స్త్రీ పురుషుల ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంది అని తెలిపారు. తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కల శిరీష మాట్లాడుతూ లింగ సమానత్వాన్ని అనేది లింగ సమానతకు వ్యతిరేకం లింగ భేదానికి కాదు సమాజంలో కులా మధ్య పూర్తిగా సహకరించినట్లయితే మహిళలు సాధికారత సాధిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో కె. మధుసూదన్ రెడ్డి,కె. నరసయ్య, బొంత. బిక్షపతి,ఎన్.సాయి రెడ్డి, బి. నవీన్, కె. నరసింహ,టి. సత్యనారాయణ రెడ్డి,టి. మల్లయ్య,టి.అశోక్,కె.రామ్ రెడ్డి, కె.నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.


## గ్రామపంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**క్రైమ్ మిర్రర్, మే28/ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో గురువారం రోజు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు సిబ్బందికి ప్రతినెల ఒకటవ తేదీకి జీతాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. సర్వేపల్లి సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సరైన సమయానికి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులను అర్థం చేసుకొని పెద్ద మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు ఇస్తామని ప్రకటించడంతో చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సంఘం భవనాలను మంజూరు చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు

**క్రైమ్ మిర్రర్, మే28/ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి మహిళా సంఘం భవనం మంజూరి చేయాలని మహిళా కాంగ్రెస్, సంఘ బంధం అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్యకి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు మహిళా సంఘభవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి , ఆరునెలల లోపే ప్రారంభం చేద్దామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మాహిళా సంఘాల సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్య, మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ పాశం వినోద, సంఘబంధం జిల్లా కార్యదర్శి రచ్చ పల్లవి,ఆత్మకూరు(ఎం) సంఘ బంధం అధ్యక్షులు కోల స్వరూప,నోముల రజిత,రాగటి భార్గవి మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేష్, వార్డ్ మెంబెర్లు కొంగరి పుష్పలత



పరుశరామ్,తవిటి శైలజ రాజు, రంగ సంధ్య శ్రీను,నోముల రజిత యాదగిరి,కూరెళ్ల అనిల్ బూడిద శేఖర్,ఎలగందుల సైదులు, రాగటి మత్స్యగిరి,నాయకులు బత్తిని ఉప్పలయ్య,నోముల వెంకట్ రెడ్డి,ఎద్దు వెంకన్న, వివోఏలు వేముల నరసింహ, పాశం శ్యామల,తవిటి స్వప్న, మొలుగూరి శిరీష,వార్డ్ మెంబెర్స్ నోముల రజిత,రంగ సంధ్య, సంఘంబంధం సంఘాల సభ్యులు,ఎలగందుల అలివేల, తవిటి అనిత,తవిటి లక్ష్మి, పోతగాని శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్,మే28/ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి పద్మా రెడ్డి ఆధ్వర్యంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నటసార్వబౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తా దగ్గర విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ఎత్తున నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ నటసార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నూటమూడవ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించామని ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ఆకలితో అల్లాడుతుంటే రెండు రూపాయల కిలో బియ్యాన్ని పథకాన్ని తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావు దక్కిందని అన్నారు.విద్యా వైద్య రోడ్లు బస్టాండ్లు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు నెలకొల్పిన నాయకుడు ఎన్టీ రామారావు. ఎన్టీ రామారావు పేదలకు రేషన్తోపాటు నిరుపేద విద్యార్థులకు స్కూళ్లలో ఉచిత పాఠ్యపుస్తకాలతో సహా బట్టలను పంపిణీ చేశారని అన్నారు.ఎన్టీ రామారావు ప్రతి ఒక్క మనిషి గుండెల్లో నిలిచిపోతారని తెలుగోడి



గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత ఎన్టీ రామారావుఅని అన్నారు. ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చింది ఎన్టీరామారావునే, పటేల్ పట్వారి వ్యవస్థను మాండలాల వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావు అని బొబ్బిలి పద్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, బత్తిని ఆగయ్య గౌడ్, మల్ల నరసయ్య గౌడ్, ఎలగందుల మల్లయ్య, అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ముఖ్యఅతిథిగా ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాలా నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ఆవిర్భావ వేడుకలు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండలంలోని దొమెడ గ్రామపంచాయతీ పరిధిలోని గొత్తి కోయగూడెం గ్రామంలోని గ్రామస్థులు ,చిన్నారులు మరియు ట్రస్ట్ సభ్యులు సమక్షంలో ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ చిన్నారులతో కేక్ కట్ చేయించి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గొత్తికోయ గూడెంకు చెందిన చిన్నారులకు దుస్తులు,చదువుకోడానికి పలకలు,పుస్తకాలు పెన్నులు నాగ రమేష్ అందజేశారు.అనంతరం ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ సేవా ట్రస్ట్ పేద ప్రజల కొరకు,ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి,తన వంతు సాయం అందజేయటానికి ఏర్పాటు చేశామని, గడిచిన ఐదు సంవత్సరాల్లో కష్టాల్లో ఉన్న ఎన్నో వందల పేదల కుటుంబాలను కలిసి వారికి అండగా ఉన్నామని ఆర్థిక సాయంతో పాటు భరోసా కల్పిస్తూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ఎంతో సంతృప్తి నిచ్చిందని అన్నారు.ఎవ్వరికీ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ట్రస్ట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా చేస్తున్న ఆయన సేవలను గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## అర్హులైన చేనేత కార్మికులకు పెన్షన్లు అందించాలి

**క్రైమ్ మిర్రర్, మే28/ఆత్మకూరు(ఎం):** 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పద్మశాలి చేనేత కార్మికులకు పెన్షన్ల కొరకు గురించి సరైన గుర్తింపు కార్డులు ఇవ్వవలసిందిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి పద్మశాలి సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హ్యాండ్లూమ్ ఏడికి ఫోన్ చేసి మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి అధ్యక్షులు యెలాగందుల మహేష్,మాజీ మండల అధ్యక్షులు నోముల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఎన్టీఆర్ 103వ జయంతి ఘనంగా వేడుకలు

**పార్టీ జెండా ఆవిష్కరణ, ఎన్టీఆర్‌కు నివాళులు.. అన్నదాన కార్యక్రమం**

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతిని నేలకొండపల్లిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కినేని నాగేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మీసం శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ మద్దినేని మహేష్, పావులూరి వెంకటేశ్వరరావు, చౌడం ప్రవీణ్,తలసరి రాధాకృష్ణ, సూర్పనేని రామకృష్ణ, కొల్లి అన్నపూర్ణ, సుగుణమ్మ, సీతారాం బాబు, కొర్లకుంట కిరణ్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ప్రజా ప్రభుత్వం

**అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**

**వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి.**

**మంత్రి దనసరి అనసూయ (సీతక్క).**



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద,మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని, బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎన్టీరామారావు జన్మదిన వేడుకలు

**తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జ్ రేగు బాల నర్సయ్య**

**క్రైమ్ మిర్రర్, మే28/ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బల పద్మా రెడ్డి ప్రధాన కార్యదర్శి సామ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రేగు బాల నర్సయ్య పాల్గొని మాట్లాడడం జరిగింది.మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలాలంకరణ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ రూపాయికి కిలో బియ్యం పథకం తీసుకురావడం జరిగిందని,మహిళలకు ఆస్థిలో సమాన హక్కును కలిపించినటువంటీ మహానాయకుడు అని అన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు నిర్వహించి ఐటి రంగాన్ని అభివృద్ధి చేసి హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపారని కొనియాడారు.నారా



లోకేష్ నిన్న జరిగిన మహానాడులో మహిళలకు 33% అవకాశాలు కల్పిస్తామని తెలియజేయడం ఆశించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు గుండా భాస్కర్,గుట్ట మండల పార్టీ అధ్యక్షులు గౌడ్ కళ్యాణ్ బాబురావు గౌడ్, శ్రీశైలం యాదవ్,గుండాల మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బాబురావు,వెంకన్న ఆత్మకూరు బత్తిని ఆగయ్య,మల్లన్న నరసయ్య,ఎల్లగందుల మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ సీఎం ఇంటిపై ఈడి దాడులను ఖండిస్తున్నాం

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి**

**చౌటుప్పల్,మే 28, క్రైమ్ మిర్రర్ :** కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు వినరయి విజయన్ ఇండ్లపై ఈడి చేపట్టిన దాడులను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ఖండిస్తూ చౌటుప్పల్ సిపిఎం పార్టీ మండల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ హైవే రోడ్డుపై గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన సొంత ఇల్లుకూడా లేదన్నారు.పదవికి రాజీనామా చేసి, కిరాయి ఇంట్లో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇంటిపై ఈడి దాడులు చేయడం విడ్డూరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలపై నేరుగా దాడులు జరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను, ప్రశ్నించే మీడియాను సహించలేని స్థితిలో బిజెపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. కమ్యూనిస్టులు నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలను వడ్డీ నటువంటి చరిత్ర, స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్లతోటి పోరాడిన చరిత్ర, నేడు ఈడి దాడులకు భయపడి ప్రశ్నించే హక్కును కోల్పోమని అన్నారు. ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్గా దాడులు చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు దుర్వినియోగం చేయడాన్ని తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, అంతటి అశోక్, తూర్పునూరు మల్లేష్, చికురు ఈదయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బావుండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, యాట బాలరాజు, తిగుళ్ల యాదమ్మ, తిగుళ్ల శంకరయ్య, బాలగోని బాలరాజు, మోగుదాల రాములు పాల్గొన్నారు.



# చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి

- జైపూర్ మండలం టేకుమట్ల ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి
- రైతులను రెచ్చగొడితే చట్టపరమైన చర్యలు తప్పవు
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం



**జైపూర్ మే 27 (క్రైమ్ మిర్రర్) :** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వం చివరి వరకూ కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంగళవారం జైపూర్ మండలం టేకుమట్ల పరిధిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ ఏడాది పంట దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని మంత్రి తెలిపారు. గత సీజన్‌లో లక్షా 10 వేల టన్నుల కొనుగోళ్లు జరగ్గా.. ఈసారి జూన్ 6వ తేదీ నాటికి లక్షా 70 వేల టన్నులు కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ధాన్యం నిల్వలకు ఇబ్బంది లేకుండా పెద్దపల్లిలో మూడు గోదాములను సిద్ధం చేశామన్నారు. ప్రారంభంలో హమాలీల కొరత, లారీల లభ్యత లేకపోవడం వల్లే రవాణాలో కొంత ఆలస్యమైందని.. ఈ సమస్యను అధిగమించేందుకు సింగరేణి సంస్థ నుంచి లారీలను సమకూర్చాలని కోరినట్లు వెల్లడించారు. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుంటే.. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం కావాలనే ధర్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా బాల్క సుమన్‌కు బుద్ధి రాలేదని, ఆ ఓటమి ఫ్రస్ట్రేషన్‌లోనే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని షో చేయాలని చూస్తున్నాడని మంత్రి విమర్శించారు. “ధర్నాల్లో రైతులు పాల్గొనడం లేదని, రావడం లేదని సుమనే స్వయంగా ఒప్పుకున్నాడు. పార్టీలకు అతీతంగా రైతులకు భరోసా కల్పించాల్సింది పోయి.. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టి ఆందోళనలు చేయించాలని చూస్తున్నాడు. గత పాలకుల హయాంలో కొనుగోలు కేంద్రాల వద్ద వందల లారీలు రోజుల తరబడి నిలిచిపోయేవి. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడా లేదు.“ అని మంత్రి గుర్తు చేశారు.గత ఎన్నికల్లో బాల్క సుమన్ ఏకంగా రూ.100 కోట్లు ఖర్చు చేశాడని మంత్రి ఆరోపించారు. “వంద కేసులు.. వంద కోట్లు అన్నాడు.. అసలు అన్ని వందల కోట్లు సుమన్‌కు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలందరికీ తెలుసు“ అని అన్నారు. ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను సర్వనాశనం చేసింది బీఆర్ఎస్సేనని విమర్శించారు. నాడు సింగరేణిలో లక్ష ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చి తప్పినందుకు.. సింగరేణి భవన్‌ను తగులబెట్టాలా? అని నిలదీశారు. రాజకీయ స్వార్థం కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని చూస్తే సహించేది లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు.

# వడదెబ్బ, పొగాకు అనర్థాలపై విస్తృత అవగాహన

- మంచిర్యాల బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తాలో కరపత్రాల పంపిణీ
- జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్



**మంచిర్యాల, మే 28 (క్రైమ్ మిర్రర్):** తీవ్రమవుతున్న వేసవి ఎండల నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యానికి హానికరమైన పొగాకు వాడకానికి దూరంగా ఉండాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ సూచించారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తాలో జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ, పొగాకు అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేసి వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు త్వరగా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.మధ్యాహ్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రయాణికులు తప్పనిసరిగా నీటి బాటిళ్లు వెంట ఉంచుకుని తరచూ నీరు తాగాలని సూచించారు. ఎండలో పనిచేసే కార్మికులు, వృద్ధులు, పిల్లల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.తల తిరగడం, వికారం, తీవ్ర అలసట, తలనొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అనంతరం బెల్లంపల్లి చౌరస్తాలో స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి వడదెబ్బ నివారణ మార్గదర్శకాలతో కూడిన కరపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సమన్వయకర్త భారతి, డీపీ రావు భీమయ్య, ఎపిడమియాలజిస్ట్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తికి నివాళులర్పించిన పల్లె రవికుమార్ గౌడ్

**చౌటుప్పల్, మే 28, క్రైమ్ మిర్రర్ :** బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి ఈ నెల 23 న మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ గురువారం బొంగు ప్రసాద్ గౌడ్ నివాసానికి వెళ్లి వారి ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు పలువురు సంఘా రాష్ట్ర నాయకుడు పాలకూరి కిరణ్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు పోగుల ప్రకాష్, బొంగు అంజన్ కుమార్, మల్లయ్య, బిక్షపతి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## చండూర్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు.



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు పట్టణంలో గురువారం బక్రీదు పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండుగ అని, ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగ నిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక ,అని ఆయన అన్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు కలిసి శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. చండూరు ఎసై శివకుమార్ విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్రుద్దీన్ ,కరెంట్ షరీఫ్,ఏజాస్,నిరంజన్ అలీ,జిన్నా,సాదక్,షజ్జు పాష ,ఉమర్, ఖలీల్, యూనస్,ముజ్జు,లతీఫ్ పాష, రహీం బాబా, హైమద్, జమీల్,షరీఫ్ , జన్ను,వహీద్ , అజీమ్, మాజిద్, ముస్తఫా, రఫీ, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన గోశిక వినయ్ కుమార్

**చౌటుప్పల్,మే 28, క్రైమ్ మిర్రర్:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో, దివిస్ లాబొరేటరీస్ సిఎస్ఆర్ నిధులతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఆర్వో ప్లాంట్‌ను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్ ఎండి హన్నుతో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో, దివిస్ లాబొరేటరీస్ ముందుకు వచ్చి తమ వార్డులో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల 20వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాగునీటి సమస్యలు తీరతాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు,దివిస్ లేబొరేటరీస్ అధికారులు కిషోర్, గోపి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగుల పట్ల సామాజిక బాధ్యత ఉండాలి

- సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ 14వ వార్షికోత్సవ వేడుకలు...
- దివ్యాంగ బాధితులకు నిత్యవసర సరుకులు అందజేత...
- చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్

**చౌటుప్పల్,మే 28, క్రైమ్ మిర్రర్:** మానవతా దృక్పథంతో దివ్యాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించి సహకారం అందించాలని చౌటుప్పల్ సీఐ జి.మన్మథ కుమార్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్లో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా 14వ వార్షికోత్సవ వేడుకలను హైదరాబాద్ కు చెందిన గౌరీషా ఫౌండేషన్ ఫౌండర్స్ కర్నాటి అనిల్ స్వప్న దంపతుల సహాయార్థంతో 45 మంది దివ్యాంగులకు 2000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులను సిఐ జి.మన్మథ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ జీ.మన్మథ కుమార్ మాట్లాడుతూ... దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయమని అన్నారు. బాధితులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే చట్టపరంగా తక్షణమే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దివ్యాంగులకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ క్రైమ్ దృష్టిలో ఉంచుకొని అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. దివ్యాంగులను ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లిదివ్యాంగులకు సేవ చేయడం సంతృప్తినిచ్చింది:కత్తుల బాలకృష్ణ



14 వార్షికోత్సవ వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ..14 ఏళ్ల సేవా కార్యక్రమాలు తనలో మరింత బాధ్యత పెంచాయని అన్నారు. మనసున్న దాతలు తనను వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల సహాయ సహకారాల వల్లనే తన సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నానని తెలిపారు. బాధితుల స్థితిగతులను వివరించారు. దివ్యాంగులను కించపరిచిన, అవమానపరిచిన 92 సెక్షన్ ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఐ ను కోరారు. దివ్యాంగులకు తన వంతుగా సహాయం అందించడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పి యాదయ్య, ప్రతిభ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిలువేరు శ్రీనివాస్, ప్రకాష్, తండ మహేష్, దివ్యాంగ బాధితులు పాల్గొన్నారు.

# ఆఖరి గింజ వరకు వారి ధాన్యం కొనుగోలు చేస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి

- జూన్ 15 వరకు కొనుగోళ్లు కొనసాగింపు
- బావురావుపేట కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి వివేక్

**చెన్నూర్ మే 28 (క్రైమ్ మిర్రర్):** రైతుల వద్ద నుంచి ఆఖరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. గురువారం చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీసీ ప్రతినిధి రఘునాథ్‌రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తోందన్నారు. గతంలో ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి రాగా, ఈసారి 28 నుంచి 32 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందన్నారు. 2022-23లో జిల్లాలో 1.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి ఇప్పటివరకు 1.27 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని తెలిపారు. జూన్ 6 నాటికి మరో 30 నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. మొత్తంగా 1.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

చెన్నూర్, కోటపల్లి ప్రాంతాల్లో కోతలు ఆలస్యంగా జరుగుతున్నందున జూన్ 15 వరకు కొనుగోళ్లు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టామని, లారీల కొరత రాకుండా సింగరేణి సంస్థతో మాట్లాడి ఇసుక లారీలను కూడా ధాన్యం రవాణాకు



వినియోగిస్తున్నట్లు తెలిపారు. హమాలీల కొరతను అధిగమించేందుకు స్థానికులను నియమించామని పేర్కొన్నారు. కొందరు కావాలనే రైతులను ఆందోళనల వైపు రెచ్చగొడుతున్నారని విమర్శించిన మంత్రి.. రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం అందరూ కలిసి రావాలని కోరారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 70 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందన్నారు. మిగిలిన ప్రక్రియను మరో 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. అకాల వర్షాల కారణంగా రైతులకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం పనులను కలెక్టర్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**చౌటుప్పల్, మే 28,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,సర్వేల్ తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సర్వేల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి.శ్రీనివాస్ రెడ్డి గురువారం పత్రికకి ఇచ్చిన ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో పిజిటి హిందీ, భౌతిక శాస్త్రం,జీవ శాస్త్రాలను, టీజీటీ స్థాయిలో తెలుగు, హిందీ,ఆంగ్లం, గణితం, సాంఘిక శాస్త్రాలు, అలాగే ఫిజికల్ డైరెక్టర్ , నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయా సబ్జెక్టులను ఆంగ్లంలో బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, బిఈడి కలిగిన అర్హులైన అభ్యర్థులు బయోడేటా, సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ లతో ఈనెల 30 లోపు సంబంధిత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని,ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ టి.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



# ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన బత్తుల జయమ్మ దాసు

**చౌటుప్పల్,మే 28, క్రైమ్ మిర్రర్:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 16వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో, దివిస్ లాబొరేటరీస్ సిఎస్ఆర్ నిధులతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఆర్వో ప్లాంట్‌ను గురువారం వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో, దివిస్ లాబొరేటరీస్ ముందుకు వచ్చి తమ వార్డులో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల 16 వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాగునీటి సమస్యలు తీరతాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు,20వ వార్డు కౌన్సిలర్ ఎండి హన్ను,దివిస్ లేబోరేటరీస్ అధికారులు కిషోర్, గోపి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు పద్మశ్రీ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామా రావు 103 వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి అసెంబ్లీ పరిధి లోని సఫిల్ గూడ, గాంధీ నగర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు మల్కాజిగిరి తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్లు కరణం గోపి మాట్లాడుతూ బీసీలకు రాజకీయ అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. అనగారిన వర్గాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమం లో వగ్గు చంద్రశేఖర్ రావు డివిజన్ అధ్యక్షులు పిట్ల రామ క్రిష్ణ, బిగుళ్ల శ్రీనివాస్, బుర్ర రాజు గౌడ్, సోమారం రమేష్, బిగుళ్ల ప్రతాప్ మరియు నర్సమ్మ, సుమన్ బాబు, సుధాకర్,టి ఎన్ టి యు సి సుందర్, లక్ష్మణ్, భాస్కర చారి,ఈశ్వర్,, శ్రీనివాస్, శ్రీనివాస్ నాయుడు, జాకి, రవి, మహేష్, రత్నభూషణ్, మోహన్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 3న గ్రేటర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ(జీహెచ్ జె ఎంఏసీ హెచ్ సీ) సర్వసభ్య సమావేశం జూన్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభ లో జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేందుకు ఇటీవల ప్రక్రియను ప్రారంభించిన సందర్భంలో జరుగుతున్న ఈ సర్వసభ్య సమావేశం అత్యంత కీలకమైనదని, సొసైటీ సభ్యులందరు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని వారు ఒక ప్రకటనలో కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలో పని చేస్తున్న దాదాపు 1350 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని, వీరిలో అత్యధిక శాతం జర్నలిస్టులు ఇరవై నుంచి 30 ఏళ్ళ సీనియారిటీ కలిగి ఉన్నారని పేర్కొన్నారు. 2008 నుంచి ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉండి ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, కొంతమంది సీనియర్ పాత్రికేయులు ఇళ్ళస్థలాలు పొందకుండానే చనిపోయారని వారు తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జూన్ 3న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఇళ్ళస్థలాల సమస్య పై చర్చించి ఇళ్ళస్థలాల సాధనకు కార్యాచరణను రూపొందిస్తామని, ఇందుకోసం సీనియర్ సభ్యులతో కమిటీ వేస్తామని వారు పేర్కొన్నారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ నేత మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్..**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు పాపి రెడ్డి కాలని లో గల మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారబోయిన రవి యాదవ్ మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకొంటూ రవి యాదవ్ యువతరం రాజకీయంలోకి రావాలి మంచి పరిపాలన అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులకు రాజ్యాధికార ఫలాలు అందాలని అన్నారు భేరి రామచంద్ర యాదవ్. యువతకు రాజకీయలో ముందుకు రాణించాలని నేటి సమాజంలో యువత మంచి ఆలోచన తోటి మంచి రాజకీయంతో పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, గోపి నగర్ బిసి



నాయకులు నరసింహా గౌడ్ వెంకటేష్ మేస్త్రి, సందీప్ యాదవ్, రాజు గౌడ్, మేదరి మహేంద్ర సంఘం వెంకట్, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని మారిపోయిన రవికుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా మెగా బ్లడ్ క్యాంపు, మెగా హెల్త్ క్యాంపు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ పుట్టినరోజు సందర్భంగా గోకుల్ ఫ్లాట్స్ మధుర బాంకెట్ హాల్లో ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ క్యాంప్ , హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మెగా క్యాంపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధి , మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహనరావు , బండి రమేష్ , రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ, మహా న్యూస్ సి.ఎం.డి మరెళ్ళ వంశి కృష్ణ , శేర్లింగంపల్లి జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ , మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాదాపూర్ ట్రాఫిక్ ఏ సి పి చంద్ర శేఖర్ రెడ్డి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , హైదర్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు , ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్, గురుమూర్తి , గోనుగుంట్ల వెంకట్రావు , బండారు బాబు, కిలారు కోటి రాఘవులు, ఏం నాగార్జున , జి.అభినాష్, జి. స్వాములు, కె. వెంకటేష్, మన్నె రాధాకృష్ణ, కె.రాంబాబు, ఏం జనార్దన్, జే. శ్రీకాంత్, కె. రత్నం, కె. హరికృష్ణ, జి. అశోక్, కె హనుమంతరావు, పాల్గొన్నారు. యెన్ టి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, శ్రీ లీలా ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 17 వ బ్లడ్ డొనేషన్, ఉచిత మెగా వైద్య శిబిరం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ ట్రస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, హోలిస్టిక్ హాస్పిటల్స్, పాల్గొన్నాయి. సుమారు బ్లడ్ 411 యూనిట్స్ కలెక్ట్ చేయడం జరిగింది, దాదాపు 800 మంది వైద్య పరీక్షలు చేయించు కోవడం జరిగింది. అందరికి ఎన్ టి ఆర్ ట్రస్ట్ తరపున సర్టిఫికెట్స్, ఎన్ టి ఆర్ 2026 క్యాలెండర్ మరియు కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్స్, భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, సహకరించిన ప్రతి ఒక్కరికి, ఎన్ టి ఆర్ ట్రస్ట్ కి వారి సిబ్బంది కి,బాంక్వెట్ హాల్ అధిపతి గోనుగుంట్ల వెంకట్రావు కి వారి సిబ్బంది కి, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, హోలిస్టిక్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, వైద్యులకు, ముఖ్యంగా ఆర్గనైజర్స్ అందరి, బ్లడ్ డోనర్స్ కి పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియ చేసిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్.



# ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్,మే 28, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 103వ జయంతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు జంగయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి,తడక కోటేష్, గోవిందాచారి,వెంకటేశం, అంతటి కిష్టయ్య, అంజయ్య, లక్కారం జంగయ్య గౌడ్,బొంగు బాదుషా,చెరుకు అశోక్ గౌడ్, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదులకుంట చెరువు పరిరక్షణలో సిపిఐ పోరాటం ఫలించింది.

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఖానామెట్ సర్వే నెంబర్ 7లో ఉన్న సుమారు 6 ఎకరాల 5 గుంటల ఈదులకుంట చెరువు భూమిని కబ్జా నుంచి కాపాడడంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాటం కీలక పాత్ర పోషించిందని పార్టీ నాయకులు తెలిపారు. కోట్ల రూపాయల విలువైన చెరువు భూమిని సర్వే నెంబర్లను తారుమారు చేసి ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుర్తించిన సిపిఐ నాయకులు, అక్కడ జరుగుతున్న సెల్లార్ తవ్వకాల పనులను అడ్డుకుని అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు.ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసి చెరువు భూమిని రక్షించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అవసరమైతే ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తుతామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం ఉన్నప్పటికీ చివరకు హైడ్రా జోక్యంతో చెరువు భూమి రక్షించబడటం ఆనందకరమని సిపిఐ నాయకులు అన్నారు. చెరువును వెంటనే సుందరీకరించి, రానున్న వర్షాకాలంలో పూర్వ వైభవంతో నీటితో నింపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. చెరువు పరిరక్షణ కోసం పోరాడిన ప్రజలు, రిపోర్టర్లు, కార్యకర్తలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి సిపిఐ పార్టీ తరఫున విప్లవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి రామకృష్ణ. సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి కే చందు యాదవ్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే వెంకటస్వామి కే సుధాకర్. జెట్టి శ్రీనివాస్ మండల సహకార దర్శి. కోన సుధాకర్ మండల్ నాయకుడు. తుపాకుల రాములు మండల ఐఐటిసి అధ్యక్షులు. ఎస్ నారాయణ రఘు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్.తెలుగు జాతి గర్వకారణం, పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహానటుడు, దూరదృష్టి కలిగిన మహానేత డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలు మియాపూర్ పరిధిలోని జేపీ నగర్ , దీప్తి శ్రీనగర్ డివిజన్‌లలో ఘనంగానిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ , మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ , నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగు ప్రజలకు ఆత్మగౌరవాన్ని తీసుకువచ్చిన మహానేతను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా ఓ మహా విప్లవం, తరతరాలకు స్ఫూర్తిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు, వికేంద్రీకృత పాలన, పేదలకు గృహాల కల్పన, రూ.2 కిలో బియ్యం పథకం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్,కట్ల శేఖర్ రెడ్డి,సునీల్ ,గిరి,అశోక్,బాలకృష్ణ,కృష్ణ గౌడ్,శ్రీనివాస్, నాని, గురువులు, రాధాకృష్ణ, చారి, రామ్, వెంకటేష్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు.

## పదకొండవ రోజు కొనసాగిన వివోఏల దీక్షలు

**క్రైమ్ మిర్రర్,మే28/ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మండల మహిళ సమాఖ్య కార్యాలయం ఎదుట వివోఏ లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి పదకొండవ రోజుకు చేరుకున్నాయి. వివోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని,వేతనాలు ఇరవై వేలు ఇవ్వాలని,ప్రమోషన్లు ఇవ్వాలనే డిమాండ్స్ తో ఈ దీక్షలు నడుస్తున్నాయి. ప్రభుత్వం అధికారులు తక్షణమే వివోఏ ల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని కోరారు.ఈ దీక్షల్లో వివోఏ జేఏసి నాయకులు తవిటి స్వప్న,నాగభూషణం, తుమ్మల సరిత, కొరకొప్పుల సుధాకర్, ఉప్పల విజయ,వేముల నర్సింహ్మా,వేములకొండ శ్రీనివాస్,పోలేపాక భాగ్యమ్మ, బూడిద సుచరిత,మర్రిపల్లి ప్రమీల,పాశం శ్యామల,కే మౌనిక,ఎం విజయలక్ష్మి,యాస మహేశ్వరి,భూషి ఉపేంద్ర, కానుకుంట్ల శ్రీనివాస్,మచ్చ సోమయ్య, నామాల రాజు, మేడి రామ్ లక్ష్మణ్, పి వనిత, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో లబ్ధి పొందడానికే బీఆర్ఎస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోంది

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పదేళ్లు సుదీర్ఘ కాలం అధికారంలో ఉండి నియోజకవర్గాన్ని నాశనం చేసి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే క్రెడిట్ కోసం కాగితాలు పట్టుకొని రోడ్డుపైకి రావడం సిగ్గుచేటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభివృద్ధి పనులన్నీ ప్రజలు కట్టే పన్నుల సొమ్ముతో జరుగుతున్నవే తప్ప సబితమ్మ తన సొంత జీతం నుంచో, లేక ఆస్తులు అమ్మి చేసినవి కావని, అలాంటి ప్రజాధనాన్ని మీ అనుచరుల జేబులు నింపడానికి ఎలా వాడుకుంటారని, పదేళ్లు సుదీర్ఘ కాలం అధికారంలో ఉండి, మొదటి 8 ఏళ్లు అల్మాస్‌గూడ ఊసే పట్టించుకోలేదు. తీరా 2021, 2022లో అధికారం పోతుందనే భయంతో హడావుడిగా నిధులు మంజూరు చేయించి, సగం సగం పనులు చేసి చేతులు దులుపుకున్నారు. మీ నిర్లక్ష్యం వల్లే కాంట్రాక్టర్లకు బిల్లులు రాక పనులు మధ్యలోనే ఆగిపోయాయి. అప్పుడు నిద్రపోయి, ఇప్పుడు ఎన్నికలు అయిపోయాక కొత్త నాటకాలకు తెరలేపడం సిగ్గుచేటని, కాంట్రాక్టులు అంతా సబితమ్మ సొంత అనుచరులేనని, ప్రెస్ మీట్లలో కాంట్రాక్టర్ల బిల్లుల గురించి బి.ఆర్.ఎస్ నాయకులు అంతలా వకాల్తా పుచ్చుకోవడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? ఆ చెరువుల సుందరీకరణ కాంట్రాక్టులు పొందింది సామాన్యులు కాదు సబితమ్మ చుట్టూ తిరిగే సొంత అనుచరులు, ప్రజాధనాన్ని అల్మాస్‌గూడ అభివృద్ధికి వాడాల్సింది పోయి, సొంత అనుచరుల జేబులు నింపడానికి, కమీషన్ల కోసం వాడుకున్నారు. సబితమ్మ అనుచరులకు కాంట్రాక్ట్ ఇస్తే వాళ్లు బయట మార్కెట్‌లో బిల్డింగ్ వేస్ట్ పారబోయాలంటే డబ్బులు కట్టాలి. కానీ, ఈ కాంట్రాక్టర్లు లారీలతో భవన నిర్మాణ వ్యర్థాలను తెచ్చి ఉచితంగా చెరువు చుట్టూ, చెరువు లోపల పోశారు. ఇటు ఫ్రీగా వ్యర్థాలు పారబోసి, అటు దానికి కూడా ప్రభుత్వ నిధుల నుంచి లక్షలాది రూపాయల బిల్లులు డ్రా చేసుకున్నారు. పోచమ్మకుంటలో ఒకవైపు గ్రిల్స్ వేసి, 11కేవి లైన్ ఉందనో, అవుట్‌లెట్ ఉందనో సాకులు చెప్పి పనులు సగంలోనే వదిలేశారు. కోమటికుంటకు 2.50 కోట్లు, శుద్ధమోనికుంటకు 2 కోట్లు అంటూ లెక్కలు చెప్తున్నారు కదా మరి ఆ పనులన్నీ ఎందుకు కుంటుపడ్డాయి, లేఖలు, కాంట్రాక్టర్ల మిగిలిన 50 లక్షల బిల్లుల కోసం ఆరాటపడుతున్న బిఆర్ఎస్



నాయకులకి చెరువుల్లో వ్యర్థాలు నింపి పర్యావరణాన్ని నాశనం చేస్తుంటే, అల్మాస్‌గూడ ప్రజల ఆరోగ్యం ఏమైపోతుందో అనే కనీస బాధ్యత ఉందా, క్రెడిట్ కొట్టేయాలని చూస్తే ప్రజలు నమ్మరు, అధికారంలో ఉన్నప్పుడు పనులు పూర్తి చేయకుండా, ఇప్పుడు విపక్షంలోకి రాగానే హెచ్ఎండిఏ కమిషనర్‌కు, లోకల్ కమిషనర్‌కు లెటర్లు రాశాం అంటూ కాగితాలు ఊపడం హాస్యాస్పదమని, ప్రజలకు కావాల్సింది లెటర్ల ప్రూఫ్స్ కాదు, క్షేత్రస్థాయిలో పూర్తి అయిన పనులు, మీ హయాంలో పెండింగ్‌లో పెట్టిన సగం సగం పనుల పాపాలను కడుగుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతుంటే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద జల్లడం మీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం, మీ హయాంలో జరిగిన చెరువుల సుందరీకరణలో ఎలాంటి అవినీతి, కమీషన్ల భాగోతం జరగలేదని మీరు అనుకుంటే వెంటనే ప్రెస్ మీట్ పెట్టి మీరు చేసిన పూర్తిస్థాయి అభివృద్ధిని అల్మాస్‌గూడ ప్రజలకు కంటికి చూపించండి. క్షేత్రస్థాయిలో అభివృద్ధి చూపించే దమ్ము లేకపోతే ఈ పిచ్చి మాటలు, కాగితాల నాటకాలు బంద్ చేసి, పదేళ్ల మీ వైఫల్యాలపై అల్మాస్‌గూడ ప్రజలకు, మీ అనుచరులతో కలిసి బహిరంగ క్షమాపణ చెప్పండని బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక్ దామోదర్ సావర్కర్ 143వ జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్ మే 28 క్రైమ్ మిర్రర్:** వినాయక్ దామోదర్ సావర్కర్ (వీర్ సావర్కర్) 143వ జయంతి వేడుకలను మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత (ఎస్ అండ్ పిసి) ఉద్యోగి రాజేష్ పివ్ హల్, రాణి పీవ్ హోల్ దంపతులు తన నివాసంలో గురువారం వీర్ సావర్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వినాయక్ దామోదర్ సావర్కర్ ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడుద. మే 28, 1883న మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో గల భాగూర్ గ్రామంలో జన్మించారు. పూణేలో చదువుతున్నప్పుడే మేళా అనే సంస్థను ఏర్పాటు చేసి, తర్వాత దానిని అభినవ్ భారత్ గా మార్చారు. లండన్ లో బారిస్టర్ చదువుకుంటూ ఇండియా హౌస్ ద్వారా విప్లవకారులను సంఘటితం చేశారు.నాసిక్ కలెక్టర్ జాక్సన్ హత్య కేసులో సంబంధం ఉందనే ఆరోపణలతో సావర్కర్‌ను బ్రిటిష్ ప్రభుత్వం 1910లో అరెస్ట్ చేసి, రెండుసార్లు యావజ్జీవ శిక్ష (మొత్తం 50 సంవత్సరాలు) విధించింది. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం నిర్వహించి, అండమాన్ సెల్యులార్ జైలులో 12 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. అండమాన్ జైలులో ది



ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ 1857 పుస్తకాన్ని పూర్తిచేశారు.హూ ఈజ్ ఏ హిందూ అనే గ్రంథం ద్వారా హిందూ జాతీయవాద భావజాలాన్ని ప్రచారం చేశారు. 1922లో రత్నగిరికి పరిమితమైన తర్వాత, అంటరానితనం నిర్మూలనకు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నడిపారు. జీవితాంతం దేశం కోసం పరితపించిన పోరాట యోధుడు, ఫిబ్రవరి 26, 1966న ముంబైలో కన్నుమూశారని, నేటి యువత అతని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని ముందుకు నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. రమేష్, సిహెచ్, మహేందర్, రాజు, శంకర్, డి. తిరుపతి, రోజా, సుశీల, లక్ష్మి, చంద్రకళ,నిర్మల, రజిత, శ్రీజలు తదితరులు పాల్గొన్నారు.